www.dainamicnews.com
శుభోదయ
డైనమిక్
ప్రజల కోసం - ప్రగతి కోసం
dianamicnews Tv
dianamicnews.epaper.com

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.
డైనమిక్
CELL : 96523 03089

తెలంగాణ- ఏపి | సంపుటి : 1 | సంచిక : 175 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | ఆదివారం 25 అక్టోబర్ 2026 | వెల : 4/-

క్రిప్టో ఆస్తులు, ఏఐపై
ప్రత్యేక దృష్టి

- 46 ఆర్థిక అంశాలపై పార్లమెంటరీ కమిటీ అధ్యయనం
- 2026-27 ఆర్థిక సంవత్సరానికి కీలక అంశాలను ఆర్థిక వ్యవహారాల స్థాయీ సంఘం ఎంపిక
- క్రిప్టో, ఆర్థిక రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై ప్రత్యేకంగా పరిశీలనచనుంది

మోదీ ఫొటోకు క్షుద్రపూజలు!

- కేసు నమోదు చేసిన పోలీసులు
- ప్రధాని మోదీ ఫొటోకు క్షుద్రపూజలు చేసిన వీడియో ఆన్‌లైన్‌లో హల్‌చల్
- దీనితో ఉత్తరప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

మీ పెట్టుబడులు రెట్టింపు చేయండి

- పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- మీకు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా
- రక్షణ రంగానికి తెలంగాణ సురక్షితం
- దేశం ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థితి నుంచి సూపర్ పవర్‌గా ఎదగాలి
- అదే మా ఆశయం.. మీ పెట్టుబడులకు నాది పూచీ...
- మీకు ఏమి కావాలో చెప్పండి..

హైదరాబాద్

'రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే మీకు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా. మీకు ఏమి కావాలో చెప్పండి చేయడానికి రెడీ. మీ పెట్టుబడులు రెండింతలు చేయండి. దేశం ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఆయుధ రంగంలో సూపర్ పవర్‌గా ఎదగాలి. రక్షణ రంగంలో ప్రపంచస్థాయిలో అగ్రగామిగా భారత్‌ను చూడాలన్నది నా ఆకాంక్ష. యుద్ధానికి అవసరమైన సాంకేతికతను దిగుమతి చేసుకునేస్థాయి నుంచి రక్షణ సాంకేతిక ఎగుమతులు చేసే దేశంగా భారత్ ఎదగాలి. యుద్ధం కోసమే కాకుండా, శాంతిని కాపాడేందుకు కూడా ఆయుధాలు అవసరం.

- మిగతా3లో

రైతుల కష్టాలకు బీఆర్ఎస్ నేతలే కారణం

- బరాజ్‌లను మళ్లీ హరీశ్‌కు అప్పగించాలా?
- ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కట్టిన మేడిగడ్డ కుంగిపోయింది
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫైర్
- ప్రాణహిత--చేవెళ్ల కట్టి ఉంటే ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం అయ్యేదని వ్యాఖ్య

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌లను తనకు అప్పగిస్తే 6 నెలల్లో పునరుద్ధరించి ఇస్తానని చెప్పడానికి బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుకు సిగ్గుండాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. నీటిపారుదల శాఖ మంత్రి పదవి నుంచి హరీశ్‌రావును గతంలో కేసీఆర్ పీకేశారని.. ఆయన ఆ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కట్టిన మేడిగడ్డ బరాజ్ కుంగిపోయిందని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ మళ్లీ బరాజ్‌లను

- మిగతా3లో

ఫ్రాన్స్ నిరసనల్లో అరాచకం.. దుకాణాల లూటీ

- ఫ్రాన్స్‌లో అల్లర్ల నేపథ్యంలో వేల సంఖ్యలో దుకాణాల దోపిడీ
- దోచుకున్న లగ్జరీ వస్తువులు ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లలో ప్రత్యక్షం
- అమెజాన్, వింటెడ్ వంటి సంస్థలతో ప్రభుత్వం అత్యవసర సమావేశం
- అక్రమ అమ్మకాలను అడ్డుకోవాలని టెక్ కంపెనీలకు కఠిన ఆదేశాలు
- దొంగసొత్తు అమ్మితే కఠిన శిక్షలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిక

కేంద్ర నిధులపై సర్కార్ ఫోకస్

- అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు
- కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష
- నిధుల రికవరీ, వినియోగం వేగవంతం చేయాలని ఆదేశం
- కేంద్ర అధికారులతో సమన్వయం పెంచుకోవాలని సూచన
- అవసరమైతే కేంద్ర కార్యదర్శులతో తానే చర్చిస్తానని వెల్లడి
- హైదరాబాద్ సచివాలయంలో

హైదరాబాద్

కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి అందాల్సిన నిధులను సత్వరమే రాబట్టి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును, నిధుల వినియోగాన్ని సీఎస్ సమీక్షించారు. లభ్యతలో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వాడుకోవడంపై అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

- మిగతా3లో

రాహుల్ ఓట్ చోరీ ర్యాలీ సిక్కుల గాయాలపై కారం చల్లడమే

- కాంగ్రెస్ అగ్రనేతపై బీజేపీ ఫైర్
- నవంబర్ 1న ర్యాలీ నిర్వహణపై ఇండి కూటమిలోని పార్టీల మధ్య ఏకాభిప్రాయం లేదు
- బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్
- ఎవరు చెప్పినా వినకుండా రాహుల్ తన పంతం నెగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు

ఢిల్లీలో అత్యుత్తమ గాలి నాణ్యత నమోదు

- దశాబ్ద కాలంలో ఇదే బెస్ట్!
- అక్టోబర్ 24న 191గా నమోదైన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- ప్రభుత్వ నిరంతర చర్యల వల్లే ఇది సాధ్యమైందన్న ఢిల్లీ పర్యావరణ మంత్రి
- గత 24 గంటల్లో వేలాది వాహనాలకు చలాన్లు, వ్యర్థాల తొలగింపు
- కాలుష్య నియంత్రణను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తాం

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ
- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్

- మిగతా3లో

వస్తోంది తుపాను కాదు.. అతి తీవ్ర తుపాను

- బంగాళాఖాతంలో వాయుగుండం.. అతి తీవ్ర తుపానుగా మారే సూచన
- అక్టోబర్ 28న ఏపీ తీరాన్ని తాకవచ్చని అంచనా
- బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో గంటకు 115-125 కి.మీ వేగంతో గాలులు
- ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలకు 'ప్రీ-సైక్లోన్ వాచ్' జారీ

నేరేడుచర్లలో అనుమతుల్లేని బ్లడ్ టెస్ట్ ల్యాబ్‌లు!

ఐదు దయాగ్నస్టిక్ సెంటర్లు, ఆరు ఆసుపత్రుల్లోని ల్యాబ్‌లకే అనుమతులు

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు: డీఎంహెచ్ఓ వెంకట రమణ

మిగతా ల్యాబ్‌లపై తనిఖీలు చేపట్టాలని ప్రజల డిమాండ్

శుభోదయ డైనమిక్ న్యూస్, నేరేడుచర్ల నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో బ్లడ్ టెస్ట్ ల్యాబ్‌లు, దయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వహణపై చర్చ జరుగుతోంది. పట్టణంలో పలు చోట్ల ల్యాబ్‌లు కొనసాగుతుండగా, వాటిలో ఎన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు పొందాయనే అంశంపై ప్రజల్లో ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

ల్యాబ్‌లపై తనిఖీలు చేపట్టాలి

ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన వైద్య పరీక్షల విషయంలో నిబంధనలు పాటించడం అత్యంత కీలకం. ప్రతి ల్యాబ్‌లో అవసరమైన అనుమతులు, సిబ్బంది అర్హతలు, పరీక్షల నిర్వహణ ప్రమాణాలను అధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతుల విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు ఉన్నా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు:డి యం హెచ్ ఓ వెంకటరమణ

ఈ విషయమై జిల్లా డీఎంహెచ్ఓ వెంకట రమణను ఫోన్‌లో వివరణ కోరగా, ఐదు దయాగ్నస్టిక్ సెంటర్లకు, ఆరు ఆసుపత్రుల్లోని దయాగ్నస్టిక్ ల్యాబ్‌లకు మాత్రమే అనుమతులు ఉన్నాయని తెలిపారు. వ్రాత పూర్వకంగా ఎవరైనా ఫిర్యాదు చేసిన కూడా యాక్షన్ తీసుకుంటాం నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్‌లను ఏర్పాటు చేసి నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

అనుమతులపై స్పష్టత ఇవ్వాలి

నేరేడుచర్లలోని అన్ని బ్లడ్ టెస్ట్ ల్యాబ్‌లు, దయాగ్నస్టిక్ సెంటర్లపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిని గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు, అవసరమైన చోట ల్యాబ్‌ల నిర్వహణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

రత్నవరం పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

నడిగూడెం, అక్టోబర్ 24 (నడిగూడెం శుభోదయ డైనమిక్ వార్త): పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కృషితో రత్నవరం గ్రామానికి చెందిన ముగ్గురు నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. గ్రామానికి చెందిన కట్టెకోల సుకన్య, బాణాల విజయవీరమ్మ, నరకూటి నాగరాజుకు ఇళ్లు మంజూరు కావడంతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. తమకు సొంతింటి కలను సాకారం చేసుకునే అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రాంపల్లి సతీష్, సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, రేణు కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, నడిగూడెం మండల వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షులు మిరియాల శ్రీను, మాజీ వార్డు సభ్యుడు కలకొండ వీరయ్యతో పాటు లబ్ధిదారులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా నింపారని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి తోడ్పడి తమ కలను నెరవేర్చిన ఎమ్మెల్యేకు రత్నవరం గ్రామస్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ జై కాంగ్రెస్.. జై పద్మమ్మ.. జై ఉత్తమన్న అంటూ నినాదాలు చేశారు.

లిఫ్టుల ద్వారా చెరువులను నింపాలి

ఎండిపోతున్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి: సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం (శుభోదయ డైనమిక్ వార్త): లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలను నింపి రైతులకు సాగునీరు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్‌పీ ఏఈకి, తహసీల్దార్ ఎల్. మంగకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌పీ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా పత్తి, మిరప, వరి పంటలు ఎండిపోతున్నాయని, చెరువులు, కుంటలు అడుగంటడంతో పశువులకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి లిఫ్టుల ద్వారా చెరువులను నింపాలని, రైతులకు రోజుకు 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన వరి, పత్తి పంటలకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రేఖ తిరపయ్య, ఎస్.కె. లతీఫ్ బాబు, ఎస్.కె. సైదా హుస్సేన్, ఎస్.కె. మస్తాన్, సంపతి పిచ్చయ్య, కాసాని కిషోర్, బొడ్డు వెంకటనారాయణ, కేసగాని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 'పోలీస్ ఓపెన్ హౌస్'.

పోలీసుల విధులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

కోదాడ: శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 24

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు మరియు 'పోలీస్ ఫ్లాగ్ డే' సందర్భంగా కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'పోలీస్ ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి అమరవీరులయ్యారని, వారి త్యాగాల చిహ్నంగానే ఈ సంస్మరణ కార్యక్రమాలు మరియు ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి సమాజం ప్రశాంతంగా ఉందంటే అది పోలీసుల ప్రాణత్యాగాల ఫలితమేనని, ప్రతి పౌరుడు, విద్యార్థి మరియు యువత అమరవీరుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. అసాధారణ పరిస్థితుల్లో నక్సలైట్లు, తీవ్రవాదులతో వీరోచితంగా పోరాడుతూ దేశాన్ని, ప్రజలను జవాన్లు మరియు పోలీసులు

కాపాడుతున్నారని, దేశరక్షణ మరియు పౌరుల రక్షణ కోసం నిర్విరామంగా శ్రమిస్తున్నారని కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన:
ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులకు పోలీసుల విధులు, పనితీరుపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి, కోదాడ రూరల్ ఎస్సై యాకూబ్, పట్టణ ఎస్సైలు ఉపేందర్ రెడ్డి, మల్సూర్, పోలీస్ సిబ్బంది మరియు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బాలాజీనగర్‌లో ఓటరు నమోదు కార్యక్రమం

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 24 శుభోదయ డైనమిక్ :రంగారెడ్డి--మహబూబ్‌నగర్--హైదరాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీనగర్ డివిజన్‌లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని మాజీ కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు హాజరయ్యారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యేగా పోటీ చేసిన బి. సంజీవరావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు



చేసుకునేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కుల జస్వంత్ రావు (దేశాల్), క్రిస్టియన్ మైనారిటీ కోఆర్డినేటర్ మేకల మైఖేల్, మాజీ ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కార్పొరేటర్‌గా పోటీ చేసిన విట్టల్ రెడ్డి, సీనియర్ నాయకుడు కొండల్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాశ్ ముదిరాజ్, ఏఎంసీ సభ్యుడు ఫణీంద్ర కుమార్, దేవసహాయం రవి, నళినీకాంత్, కొమ్ము బాబు, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, మొయిజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్యాణ్ బాబు, దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు. మహిళా నాయకులు స్వాతి రెడ్డి, యమున, భాగ్య, దీప్తి, లక్ష్మి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫ్రాన్స్ నిరసనల్లో అరాచకం.. దుకాణాల లూటీ..

ఫ్రాన్స్‌లో ఇటీవల చెలరేగిన అల్లర్ల నేపథ్యంలో చోటుచేసుకున్న దుకాణాల లూటీ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. నిరసనకారులు, దుండగులు దోచుకున్న ఖరీదైన లగ్జరీ వస్తువులను ప్రముఖ ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లలో అమ్మకానికి పెట్టడం తీవ్ర కలకలం రేపుతోంది. దీంతో అప్రమత్తమైన ఫ్రాన్స్ ప్రభుత్వం, ఈ అక్రమ అమ్మకాలను అడ్డుకునేందుకు కఠిన చర్యలు చేపట్టింది. ఫ్రాన్స్ వాణిజ్య శాఖ మంత్రి సెర్జ్ పాపిన్ ప్రకారం, దేశవ్యాప్తంగా జరిగిన అల్లర్లలో సుమారు 3,000 రిటైల్ దుకాణాలు ధ్వంసం లేదా దోపిడీకి గురయ్యాయి. ముఖ్యంగా పారిస్‌లోని లెస్ హాల్స్ జిల్లాలో ఉన్న హెర్మేస్, లూయిస్ విట్టన్, ది నార్త్ ఫేస్ వంటి ప్రముఖ బ్రాండ్ల ఫ్లాగ్‌షిప్ స్టోర్లు తీవ్రంగా నష్టపోయాయి. దుకాణాల్లో దోపిడీ జరిగిన కొద్ది గంటల్లోనే, డిజైనర్ హ్యాండ్‌బ్యాగులు, ఖరీదైన సౌందర్య సాధనాలు, కాస్మెటిక్స్ వంటివి వింటెడ్, అమెజాన్, లెబాన్‌కాయిన్ వంటి ఆన్‌లైన్ సైట్లలో అమ్మకానికి ప్రత్యక్షమయ్యాయి. ఈ పరిణామంతో ఫ్రాన్స్ ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగింది. వాణిజ్య మంత్రి సెర్జ్ పాపిన్, డిజిటల్ వ్యవహారాల మంత్రి అన్నే లే హెనాఫ్.. వింటెడ్, అమెజాన్, ఈబే, మెటా, టిక్‌టాక్ వంటి సంస్థల ప్రతినిధులతో అత్యవసర వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఆయా ప్లాట్‌ఫామ్‌లపై ఉన్న దొంగసొత్తుకు సంబంధించిన లిస్టింగులను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన వింటెడ్, తమ ప్లాట్‌ఫామ్‌పై దొంగిలించిన వస్తువుల అమ్మకాల పట్ల "జీరో టాలరెన్స్" విధానాన్ని అనుసరిస్తామని తెలిపింది. తమ సైట్‌లో అసాధారణ రీతిలో లగ్జరీ వస్తువుల లిస్టింగులు పెరిగినట్లు గుర్తించామని, అధికారులతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొంది. మరోవైపు, ఈబే కూడా తమ వద్ద దొంగసొత్తు అమ్మకాలను నిషేధించామని, అనుమానాస్పద ఖాతాలను గుర్తించేందుకు ప్రత్యేక అల్గారిథమ్‌లు, పరిశోధకుల బృందాలు ఉన్నాయని వెల్లడించింది. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మాట్లాడుతూ.. దోపిడీలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఫ్రెంచ్ చట్టాల ప్రకారం, దొంగసొత్తును కలిగి ఉండటం, అమ్మడం లేదా బదిలీ చేయడం వంటి నేరాలకు పాల్పడితే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 375,000 యూరోల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

వస్తోంది తుపాను కాదు.. అతి తీవ్ర తుపాను

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది వేగంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఇది రానున్న కొద్ది రోజుల్లో 'అతి తీవ్ర తుపాను'గా మారి రాష్ట్రంపై పెను ప్రభావం చూపనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్టోబర్ 28న బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, యానాం తీర ప్రాంతాలకు 'ప్రీ-సైక్లోన్ వాచ్' జారీ చేసింది. న్యూఢిల్లీలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం శనివారం విడుదల చేసిన ప్రత్యేక బులెటిన్ ప్రకారం.. ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది ప్రస్తుతం విశాఖపట్నానికి ఆగ్నేయంగా 820 కిలోమీటర్లు, కాకినాడకు 910 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం తొలుత దక్షిణ దిశగా కదిలి, అక్టోబర్ 25న తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. ఆ తర్వాత దిశ మార్చుకుని పశ్చిమ-వాయవ్య దిక్కుగా ప్రయాణించి మరింత శక్తిని పుంజుకోనుంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ వ్యవస్థ అక్టోబర్ 26 నాటికి తుపానుగా, 27 నాటికి తీవ్ర తుపానుగా, 28వ తేదీ ఉదయం నాటికి అతి తీవ్ర తుపానుగా మారుతుంది. అక్టోబర్ 28వ తేదీన ఉదయం 11:30 గంటల ప్రాంతంలో బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఆ సమయంలో గాలి వేగం గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తుపాను ఏర్పడటానికి, అది బలపడటానికి సముద్రంలో పరిస్థితులు అత్యంత అనుకూలంగా ఉన్నాయని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 29-30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండటం, మాడెన్-జూలియన్ ఆసిలేషన్ (వీజీూ) వంటి వాతావరణ అంశాలు ఈ తుపాను తీవ్రతను పెంచేందుకు దోహదం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వాతావరణ నమూనాలు (మోడల్స్) కూడా ఈ తుపాను ఏపీ తీరం వైపే వస్తుందని, అతి తీవ్రంగా మారుతుందని ఏకాభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. కొన్ని నమూనాలు ఒడిశా లేదా తమిళనాడు వైపు సూచించినప్పటికీ, అందుకు అవకాశాలు తక్కువ అని భావిస్తున్నారు. ప్రస్తుత అంచనాల కచ్చితత్వంపై వాతావరణ శాఖ స్పందించింది. తుపాను మార్గం, తీవ్రతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సమాచారాన్ని అందిస్తామని తెలిపింది. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు, సముద్రపు అలల ఉద్ధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.

మోదీ ఫొటోకు క్షుద్రపూజలు!

ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను ఉపయోగించి, శ్మశానవాటిక సమీపంలో క్షుద్రపూజలు చేస్తున్నట్లు ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనితో పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. "సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోలో, దోరిఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సరయూ నదీ తీరాన ప్రధాని మోదీ ఫొటో చుట్టూ కొబ్బరికాయలు, నిమ్మకాయలు పెట్టారు. నారింజ రంగు పొడితో ముగ్గులు వేసి ఉన్నాయి. ఈ వీడియో ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీస్తున్నాం. ఘటన జరిగిన ప్రదేశం నుంచి కూడా ఆధారాలు సేకరిస్తున్నాం. అలాగే చుట్టుపక్కల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నాం. గుర్తు తెలియని నిందితులపై భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశాం" అని ఘోసీ సర్కిల్ ఆఫీసర్ సత్యేంద్ర భూషణ్ తివారీ చెప్పారు. నదీతీరాన ప్రధాని ఫొటోను, పూజా సామగ్రిని ఎవరు ఉంచారు సోషల్ మీడియాలో ఈ వీడియో ప్రచారం చేయడం వెనుకున్న వారి ఉద్దేశం ఏమిటి అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీలో అత్యుత్తమ గాలి నాణ్యత నమోదు..

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యంపై ప్రభుత్వాలు సాగిస్తున్న పోరాటం సత్ఫలితాలనిస్తోంది. శనివారం నాడు (అక్టోబరు 24) నగరంలో గాలి నాణ్యత సూచీ (ఏూ×) 191 వద్ద 'మోడరేట్' కేటగిరీలో నమోదైందని, ఇది గత దశాబ్ద కాలంలో నమోదైన అత్యుత్తమ గాలి నాణ్యత అని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా ప్రకటించారు. కోవిడ్-19 ప్రభావిత కాలాన్ని మినహాయిస్తే, పదేళ్లలో ఇదే అత్యంత మెరుగైన ఏక్యూఐ అని ఆయన అన్నారు. వాయు కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం చేస్తున్న నిరంతర పోరాటంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆయన అభివర్ణించారు. గత గణాంకాలను పరిశీలిస్తే, అక్టోబర్ 24న 2024లో ఏక్యూఐ 306గా, 2025లో 275గా నమోదైందని, ఈ ఏడాదది 191కి తగ్గడం గణనీయమైన పురోగతిని సూచిస్తోందని మంత్రి వివరించారు. కాలుష్య నివారణకు చేపట్టిన స్థిరమైన చర్యలు, కఠినమైన అమలు, వివిధ ప్రభుత్వ ఏజెన్సీల సమన్వయంతో కూడిన జోక్యం వల్లే ఈ సానుకూల మార్పు సాధ్యమైందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేఖా గుప్తా నాయకత్వంలో ఢిల్లీ ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు సమగ్రమైన, కార్యాచరణ-ఆధారిత విధానాన్ని అవలంబిస్తోందని సిర్సా పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నిబంధనల అమలు, రెగ్యులర్ తనిఖీలు, జిల్లా స్థాయి సమీక్షలు, టెక్నాలజీ ఆధారిత పర్యవేక్షణ వంటి బహుముఖ వ్యూహాలతో కాలుష్య కారకాలను మూలాల వద్దే అరికట్టడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. గాలి నాణ్యతలో ఈ మెరుగుదల ప్రభుత్వ నిరంతర కృషి, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఢిల్లీ నివాసితుల సమష్టి సహకారం వల్లే సాధ్యమైందని మంత్రి అన్నారు. స్వచ్ఛమైన గాలి కోసం సాగుతున్న ఈ ప్రచారానికి మద్దతిస్తున్న ఢిల్లీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గాలి నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. కాలుష్య నియంత్రణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని సంబంధిత శాఖలను ఆదేశించినట్లు స్పష్టం చేశారు. జవాబుదారీతనం, సమర్థవంతమైన అమలు, ప్రజా భాగస్వామ్యంతో ఈ ప్రచారాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తామని సిర్సా పునరుద్ఘాటించారు. కాలుష్య నివారణ చర్యలను ముమ్మరం చేయడంలో భాగంగా, గత 24 గంటల్లో ప్రభుత్వం చేపట్టిన కీలక చర్యల వివరాలను కూడా వెల్లడించారు. వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు 9,883 వాహనాలకు చలాన్లు విధించారు. గుర్తించిన ప్రాంతాల నుంచి 12,702 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారు. రోడ్లపై దుమ్ము ధూళిని నియంత్రించేందుకు 1,075 కిలోమీటర్ల మేర నీటిని చల్లారు. 2,223 మెట్రిక్ టన్నుల నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను తరలించడంతో పాటు, 2,810 కిలోమీటర్ల రోడ్లను మెకానికల్ స్వీపింగ్ ద్వారా శుభ్రం చేశారు.

కరోనా సమయంలో కేసీఆర్ నాయకత్వం మరువలేనిది!

కాంగ్రెస్ అధికారంలో ఉంటే తెలంగాణ పరిస్థితి ఎలా ఉండేదోనని దిగులు కలిగింది

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వ్యాఖ్యలు

శుభోదయ డైనమిక్ వార్త, కోదాడ, అక్టోబర్ 24:కరోనా మహమ్మారిపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే.. ఆనాడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదోనని దిగులు కలుగుతోందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కరోనా కష్టకాలంలో ఒకవైపు మహమ్మారి ప్రజల ప్రాణాలను బలితీసుకుంటుంటే, మరోవైపు ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు బియ్యం పంపిణీ, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక ఆసుపత్రుల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. వైద్యులు, నర్సులు, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసులు ప్రాణాలకు తెగించి సేవలందించిన సమయంలో వారికి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారి ప్రాణాలకు విలువనిచ్చి, వారికి భరోసా కల్పించే నాయకత్వం కేసీఆర్‌దని కొనియాడారు. కరోనా సంక్షోభ సమయంలో కేసీఆర్ నాయకత్వంలో కోదాడ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి, వారి కష్టాల్లో పాలుపంచుకోవడం, తన వంతు సేవ చేయడం జీవితంలో మరిచిపోలేని అనుభవమని బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు.

అన్నదానం మహాదానం

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 24, సూర్యాపేట :ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మహాసభ ఈసీ మెంబర్, సుధా బ్యాంకు వైస్ చైర్మన్ , లయన్స్ ఐ హాస్పిటల్ వైస్ చైర్మన్ , మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సూర్యాపేట టౌన్ ఉపాధ్యక్షులు సామాజిక సేవా తత్పరులు కక్కిరేణి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా సూర్యాపేట కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద టీం ఎంఎన్ ఎల్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి లక్షాది పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో అందరితో సన్నిహితంగా ఉండే నాయకులు, తమకు అత్యంత ఆప్తులైన కక్కిరేణి చంద్ర శేఖర్ జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, వారి జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలో టీం ఎమ్ ఎన్ ఎల్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేదలకు అన్నదానం చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, గుణగంటి సతీష్ , జూలకంటి నాగరాజు, యామ సంతోష్ , శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా

కార్మికుల భద్రతే ధ్యేయంగా బూరుగడ్డ--మాచవరం సర్పంచ్ రాధానాగరాజు చొరవ

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్ రూరల్: బూరుగడ్డ--మాచవరం గ్రామ పంచాయతీ సిబ్బంది సంక్షేమం, భద్రతే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ యరగాని రాధానాగరాజు, ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు రూ. 10 లక్షల ప్రమాద బీమా చేయించారు. పారిశుధ్య కార్మికుల కోసం పోస్టాఫీసులో ప్రత్యేక ఖాతాలు తెరిపించి, ప్రతి కార్మికుడికి రూ. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, విధి నిర్వహణలో వారికి భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, పోస్టుమాన్ నాగేశ్వరరావు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఈరోజు మఠంపల్లి ఎంపీడీవో ఆఫీస్ నందు ఎల్, నీనో పరిస్థితులను గురించి వివరణ..!

శుభోదయ డైనమిక్ న్యూస్ మఠంపల్లి: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం: మఠంపల్లి ఎంపీడీవో ఆఫీస్ నందు వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సూపర్ ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా రాబోయే ఎనిమిది నెలల కాలంలో ప్రతి గ్రామ పరిధిలో వ్యవసాయ సాగునీరు, పశుగ్రాసం మరియు విద్యుత్ వినియోగంపై ముందస్తు ప్రణాళిక మరియు ప్రత్యామ్నాయ సాగు మరియు నీటి కొరత తగు విషయాలపై సవివరంగా వివిధ శాఖ అధికారులతో చర్చించి రాబోయే యాసంగి ప్రణాళికను రూపొందించడం జరిగింది. దీంట్లో భాగంగా వ్యవసాయ అధికారి మరియు తాసిల్దార్ మాట్లాడుతూ తాగునీరు లభ్యతకు అనుకూలంగా మాత్రమే 6తడి పంటలు, మరియు ఉద్యానవన పంటలు వేసుకోవాల్సిందిగా, మరియు తాగునీటికి, పశుగ్రాసానికి ఏ విధమైన కొరత లేకుండా చూసుకోవాల్సిందిగా వివిధ శాఖ అధికారులను కోరడం జరిగింది.

ఘనంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోదాడ శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 24 కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.గ్రామ కాంగ్రెస్ నాయకులు కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకుని ముసుకు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముసుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని,కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాయిల సింగారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు . కంటు వేణు కంటు నాగేశ్వరావు పున్నయ్య గోపి శివ సైదులు రాజు గుల్లపల్లి వెంకన్న పుల్లయ్య కిట్టయ్య. కాంగ్రెస్ నాయకుడు పాల్గొన్నారు ..

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

గ్రామపంచాయతీ సిబ్బంది మండల అధ్యక్షుడు షేక్ సుభాని

నడిగూడెం, శుభోదయ డైనమిక్ వార్త ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ సిబ్బంది నడిగూడెం మండల అధ్యక్షుడు షేక్ సుభాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సంబంధిత సూపరింటెండెంట్‌కు సిబ్బంది తరఫున వినతిపత్రం అందజేశారు.గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, వెంకన్న, మధుసూదన్, సూర్యనారాయణ, కమలాకర్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరుపై అవగాహన అవసరం

ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి

నడిగూడెం, అక్టోబర్ 24 (శుభోదయ డైనమిక్ వార్త):విద్యార్థులు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో విధుల నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ, బాధితుల సమస్యల పరిష్కారం, విచారణ ప్రక్రియ, వివిధ రికార్డుల నిర్వహణ తదితర అంశాలను వివరించారు. పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందించే సేవలు, పోలీసుల బాధ్యతల గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించారు.అలాగే సైబర్ నేరాల నివారణలో పోలీసులు, పౌరుల పాత్రపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంపొందించడంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు 45 రోజుల గడువు

శుభోదయ డైనమిక్ న్యూస్,అక్టోబర్ 24, సూర్యాపేట : జీఓ ఎంఎస్ నెం. 17 ప్రకారం, డిఫాల్ట్ మిల్లర్లు బాకీ పడిన సీఎంఆర్ బియ్యాన్ని 45 రోజుల్లోపు ప్రభుత్వానికి చెల్లించాలి. బియ్యాన్ని సన్న బియ్యం రూపంలో ఇవ్వాలి, లేదా దానికి సరిపడా ధరను 25% పెనాల్టీ, 12% వడ్డీతో కలిపి చెల్లించాలి. కమిషనర్, సివిల్ సప్లైస్ ఆదేశాల మేరకు, 24.10.2026న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధ్యక్షతన డిఫాల్ట్ రైస్ మిల్లర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డి శ్రీ ప్రభాకర్, అడిషనల్ కలెక్టర్ శ్రీ బి. హరి సింగ్ పాల్గొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 45 రోజుల గడువును సద్వినియోగం చేసుకుని బాకీ ఉన్న సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించాలని మిల్లర్లకు సూచించారు. గడువులోపు చెల్లించని మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్, 1864 ప్రకారం వారి ఆస్తులను జప్తు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా సివిల్ సప్లైస్ అధికారులు, టాస్క్ ఫోర్స్ బృందం బకాయిలు చెల్లించని మిల్లులను ఇప్పటికే సందర్శిస్తున్నారు. మిల్లు యజమానుల, వారి కుటుంబ సభ్యుల ఆస్తి వివరాలను సేకరించడం ప్రారంభించారు. సమావేశం ముగిసిన వెంటనే ధనలక్ష్మి రైస్ మిల్ యజమాని గంగిరెడ్డి ఆదినారాయణ రెడ్డి తమ బాకీ మొత్తాన్ని 100% చెల్లించారు. ఆ మొత్తానికి చెక్కును జిల్లా మేనేజర్, సివిల్ సప్లైస్ శ్రీ వి. శ్రీధర్ రెడ్డి కి అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ వి. మోహన్ బాబు, డిప్యూటీ తహసీల్దార్లు, టాస్క్ ఫోర్స్ బృందం కూడా పాల్గొన్నారు.

పోలీసు విధులు, సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

నేరేడుచర్ల ఎస్ఐ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం

శుభోదయ డైనమిక్ న్యూస్, నేరేడుచర్ల పోలీసు అమరవీరుల సంస్మరణ, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు విధులు, నేర పరిశోధన పద్ధతులు, సీసీటీవీ కెమెరాల వినియోగం, ఫింగర్‌ప్రింట్ పరికరాల పనితీరు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల ఛేదనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.పోలీసు శాఖ ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తోందని ఎస్ఐ గోపాల్ రెడ్డి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ప్రజల భద్రత కోసం పోలీసులు అందిస్తున్న సేవలను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు కావాలి

మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షది

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 24, సూర్యాపేట: అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత మున్సిపల్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు, నమోదు ప్రక్రియలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఉమ్మడి ఖమ్మం--వరంగల్--నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతు తెలిపి, ఆయన విజయానికి కృషి చేయాలని పట్టభద్రులను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, కాంగ్రెస్ నాయకులు కోడి శివ, నిమ్మల లవన్, వల్లల శేఖర్, రామసాని శ్రీనివాస్ నాయుడు, జిడిమెట్ల రాంబాబు, లింగయ్య, శ్రీనివాస్ నాయుడు, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

33వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 24, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని 33వ వార్డు కౌన్సిలర్ నాగుల వాసు వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ. 5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ లు నాగుల వాసు, కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, పిల్లల రమేష్ నాయుడు , గుణగంటి హేమ సతీష్, నాయకులు అంజద్ అలి, వీరన్న నాయక్, కరుణాకర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, అరవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురంలో నీటి సంరక్షణ కుంట పనుల పరిశీలన

పనుల పురోగతిని పరిశీలించిన డీఎఫ్ఓ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి



నడిగూడెం, అక్టోబర్ 24 (నడిగూడెం శుభోదయ డైనమిక్ వార్త):సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం నారాయణపురం గ్రామంలో చేపడుతున్న నీటి సంరక్షణ కుంట పనులను డీఎఫ్ఓ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించి, నీటి సంరక్షణ కుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం, భూగర్భ జలాల పెంపునకు కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టాలని సూచించారు.నీటి వనరులను సంరక్షించడం, వర్షపు నీటిని వృథా కాకుండా వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయానికి, గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యతకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

హుజూర్‌నగర్ టీచర్స్ కాలనీలో పెట్రోల్ దొంగల బీభత్సం!

తెల్లవారుజామున బైక్‌ల నుంచి పెట్రోల్ చోరీ.. భయాందోళనలో కాలనీవాసులు

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్: అక్టోబర్ 24 సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో పెట్రోల్ దొంగతనాలు కలకలం రేపుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు తెల్లవారుజామున ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్ చోరీ చేస్తున్నట్లు కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్సర్, యూనికార్న్ వంటి ద్విచక్ర వాహనాలపై వస్తున్న వ్యక్తులు తెల్లవారుజామున 3 గంటల నుంచి 5 గంటల మధ్య కాలనీలో సంచరిస్తూ పెట్రోల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనల వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు.

పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలి

టీచర్స్ కాలనీలో జరుగుతున్న పెట్రోల్ దొంగతనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యులను గుర్తించాలని కాలనీవాసులు కోరుతున్నారు. రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, కాలనీలో భద్రతను మరింత పటిష్ఠం చేయాలని పోలీసు అధికారులను స్థానికులు కోరుతున్నారు.

బూరుగడ్డ--మాచవరం లింక్ రోడ్లకు రూ.15 కోట్లు

మంత్రి ఉత్తమ్‌కు నాగన్న గౌడ్ కృతజ్ఞతలు

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్ రూరల్ బూరుగడ్డ--మాచవరం గ్రామాల పరిసర ప్రాంతాల్లో లింక్ రోడ్ల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయడంపై హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి మంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని నాగన్న గౌడ్ పేర్కొన్నారు. భారీగా నిధులు మంజూరు చేయడం ఆయా గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అలాగే రాష్ట్రంలోని సుమారు 17,500 మంది రేషన్ షాపు డీలర్లు గత 15 ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై మంత్రి స్పందించి, సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి లేఖలు రాయడం సంతోషకరమన్నారు. రహదారుల అభివృద్ధితో పాటు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి చూపుతున్న చొరవను నాగన్న గౌడ్ అభినందించారు.

కేసుల దర్యాప్తులో పటిష్ఠ ప్రణాళిక అవసరం

బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం: ఎస్పీ నరసింహ

శుభోదయ డైనమిక్ న్యూస్, సూర్యాపేట బ్యూరో కేసుల దర్యాప్తును ప్రణాళికాబద్ధంగా, శాస్త్రీయంగా చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ పోలీసు అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు, చార్జిషీట్ల దాఖలు, కోర్టులతో సమన్వయం, డిజిటల్ సాక్ష్యాల సేకరణ తదితర అంశాలపై జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.కేసుల స్వభావాన్ని బట్టి నిర్ణీత కాలపరిమితిలో దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, జీరో ఎఫ్ఐఆర్‌తో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. నాణ్యమైన దర్యాప్తుతో నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం

పీఎం రహత్ పథకం కింద సూర్యాపేట జిల్లాలో 38 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించేందుకు 108 అంబులెన్స్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని, డయల్ 112 కాల్స్‌పై వేగంగా స్పందించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కోర్టు డ్యూటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యులకు అక్షరజ్ఞానం అందించడమే లక్ష్యం

నేరేడుచర్లలో 'ఉల్లాస్ -- అమ్మకు అక్షరమాల' కార్యక్రమం

శుభోదయ డైనమిక్ న్యూస్, నేరేడుచర్ల నేరేడుచర్ల పురపాలక సంఘ పరిధిలో నిరక్షరాస్యులకు అక్షరజ్ఞానం అందించి, సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో 'ఉల్లాస్ -- అమ్మకు అక్షరమాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిరక్షరాస్యులకు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్యా నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. విద్య పట్ల అవగాహన పెంపొందించుకుని, దైనందిన జీవితంలో అక్షరజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.స్వయం సహాయక సంఘాల సభ్యులకు అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సంబంధిత సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, డీఎంసీ రమేష్ నాయక్, టీఎంసీ శ్వేత, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, టీఎల్ఎఫ్ ఆర్పీ సరిత, ఇతర ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూమిలో క్షేత్ర చెరువు నిర్మాణం చేపట్టాలి

కామారెడ్డి : నీటి సంరక్షణతో పాటు రైతులకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో వీబీ- జి రామ్.జి పథకం కింద కొనసాగుతున్న వ్యక్తిగత వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాల పెరుగుదలకు, పంటలకు అవసరమైన సాగునీటి లభ్యతకు వ్యవసాయ క్షేత్ర చెరువులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నీటి లభ్యతను పెంచుకోవడంతో పాటు పంటల దిగుబడిని మెరుగుపరుచు కోవడానికి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు సింగిని భిక్షపతి తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణం చేపట్టడాన్ని కలెక్టర్ అభినందించారు. ఇతర రైతులు కూడా ఈ విధంగా ముందుకు రావాలని సూచించారు. అనంతరం వ్యవసాయ క్షేత్ర చెరువు నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న కూలీలతో కలెక్టర్ మాట్లాడి, పనుల పురోగతి, కల్పించిన పని దినాలు, పనులు ప్రారంభించిన తేదీ, కూలీల వేతనాల చెల్లింపుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు పరిమాణం, లోతు తదితర వివరాలను పరిశీలించారు.పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామంలోని ఇతర రైతులు కూడా తమ వ్యవసాయ భూముల్లో వ్యవసాయ క్షేత్ర చెరువుల నిర్మాణానికి ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ దామోదర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఎంపీడీఓ సవిత రెడ్డి, ఏడీఏ అపర్ణ, గ్రామ సర్పంచ్ సాయాగౌడ్, సహకార సంఘం చైర్మన్ రాజాగౌడ్, మండల అధికారులు, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ ఇలాకాలో భూ బకాసురులు!

అధికారుల సస్పెన్షన్ ప్రజా విజయం: కొండ హరీష్ గౌడ్

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్ హుజూర్‌నగర్ పట్టణంలో దేవాదాయ, ప్రభుత్వ, సీలింగ్, ఎన్ఎస్‌పీ కెనాల్ భూముల ఆక్రమణలు, అక్రమ రిజిస్ట్రేషన్లపై బీజేపీ అలుపెరగని పోరాటం చేసిందని పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ తెలిపారు. బీజేపీ పోరాట ఫలితంగానే ఎమ్మార్వో, ఆర్ఐ, జీపీఓ అధికారుల సస్పెన్షన్ జరిగిందని, ఇది ప్రజా విజయమని పేర్కొన్నారు.భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని, అన్యాయం జరిగిన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆక్రమణలు స్థానిక మంత్రి, అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు బెల్లంకొండ నరేష్ గౌడ్, పిడమర్తి చంద్రయ్య, కంటు నాగరాజు, గుండా గోపి, రాళ్లబండి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్

శుభోదయ డైనమిక్ న్యూస్, సూర్యాపేట, అక్టోబర్ 24: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.ఆత్మకూర్(ఎస్) మండలం మిద్దనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి సందేహాలను నివృత్తి చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యత, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి విశాల్, తహసీల్దార్ హమీన్ సింగ్, ఎంఈఓ ధారాసింగ్, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అటవీ సరిహద్దు వివాదాలు పరిష్కరించి రీ సర్వే వేగవంతం చేయాలి

రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయంతో పనిచేయాలి: లోకేశ్ కుమార్



శుభోదయ డైనమిక్ న్యూస్, సూర్యాపేట, అక్టోబర్ 24 అటవీ సరిహద్దు వివాదాలను పరిష్కరించి, భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. రీ సర్వేకు ముందు రైతులకు సమాచారం అందించి, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సూచించారు.శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రీ సర్వే పురోగతి, అటవీ సరిహద్దు వివాదాలు, బృందాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. సూర్యాపేట కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. రీ సర్వే వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, అవసరమైన రోవర్ పరికరాలను సమకూర్చడంతో పాటు ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు లోకేశ్ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజ్, సర్వే, భూ రికార్డుల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.ం

అసిస్టెంట్ సైంటిస్ట్ పరీక్ష ప్రశాంతం

శుభోదయ డైనమిక్ న్యూస్, నల్గొండ బ్యూరో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నల్గొండలోని నేతాజీ నగర్ ఎస్పీఆర్ పాఠశాలలో శనివారం నిర్వహించిన అసిస్టెంట్ సైంటిస్ట్ అనలిస్ట్ గ్రేడ్--2 పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన ఒకే పరీక్ష కేంద్రంలో ఉదయం 122 మంది, మధ్యాహ్నం 117 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు వెల్లడించారు. పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లు, అభ్యర్థుల హాజరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించడంతో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA